www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -117 మంగళవారం 11 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




ఆగస్టు 17 నుంచి

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు

ఈసారి కూడా వైసీపీ గైర్హాజరు?

ఆగస్ట్ 17 నుంచి ఏపీ శాసనసభ వర్షాకాల సమావేశాలు

ప్రతిపక్ష హోదా ఇవ్వనందున అసెంబ్లీకి దూరంగా ఉండనున్న వైసీపీ

శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరుకానున్న విపక్షం

మండలిలో మెగా డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వ్యూహం

హైకోర్టులో విచారణలో ప్రతిపక్ష హోదా అంశం

**అమరావతి ఆగస్టు 10,(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఆగస్ట్ 17 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే, ప్రతిపక్ష హోదా వివాదంమిగతా 2లో...

సమృద్ధిగా వర్షాలు కురవాలని..

# మహావరుణయాగం

## సీఎం రేవంత్‌రెడ్డి సతీసమేతంగా సాగర్‌లో పూజలు

-అన్ని ప్రాజెక్టులు, చెరువులూ జలకళతో ఉండాలని ప్రార్థనలు

108 మంది వేద పండితులతో.. 11 హోమగుండాలు -మంత్రి ఉత్తమ్ పర్యవేక్షణ.. మంత్రుల హాజరు

**నాగార్జునసాగర్ ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):** తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణాగోదావరి పరీవాహక ప్రాంతాలు జలకళను సంతరించుకోవాలని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో సోమవారం 'మహా వరుణ యాగం' నిర్వహించింది. కృష్ణా నది తీరంలోని విజయ్ విహార్ పర్యాటక అతిథి గృహ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో తెల్లవారుజామున నాలుగు గంటలకు యాగం ప్రారంభమైంది. ఆ తర్వాత మధ్యాహ్నం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సతీసమేతంగా పూర్ణాహుతి సమర్పించడంతో యాగం ముగిసింది. ఈ యాగంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు కూడా పాల్గొన్నారు. .మిగతా 2లో...





పార్లమెంట్ లో ప్రతిపక్షాల

# ఆందోళన

అమిత్ షా సభకు రావాలి

విద్యార్థులపై పోలీసుల దాడి పట్ల ప్రకటన చేయాలి

రాజ్యసభలో సభ్యుల వాకౌట్

ఉభయసభల్లో చెరో బిల్లు ఆమోదం

లోక్‌సభలో నాలుగు బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం




**-న్యూఢిల్లీ ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు రావాలని, విద్యార్థులపై పోలీసుల దాడి పట్ల ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు, కేంద్ర బలగాల దాడి, అయోధ్య రామమందిరం విరాళాల చోరీకి వ్యతిరేకంగా సోమవారం పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. రాజ్యసభలో విపక్షాలు వాకౌట్ చేశాయి. లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ ప్రేమచంద్రన్ ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించగా ప్రతిపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు హోరెత్తించారు. జులై 20న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ గురించి వివరణ ఇవ్వాలని, కేంద్ర మంత్రి అమిత్ షా సభకు రావాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే సభ సమావేశమైన కొన్ని సెకన్లలోనే మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేశారు.మిగతా 2లో...



2లో.

## తమిళ గీతానికే తొలి ప్రాధాన్యం

: కేంద్రం ఆదేశాలపై విజయ్ ప్రభుత్వం సంచలన తీర్మానం

ఇకపై మొదట రాష్ట్ర గీతం 'తమిళ తాయ్ వాళ్తు'నే ఆలపించాలి

అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించిన ప్రభుత్వం

తొలి స్థానం ఇవ్వడం తమ హక్కు అని స్పష్టం చేసిన సీఎం విజయ్

## తెలంగాణలో ముగిసిన సర్

రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు

**హైదరాబాద్, ఆగస్టు 10,(ప్రజావినికిడి):** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది.మిగతా 2లో...



## తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

రైతులకు సాగునీటి సమస్యను తీర్చండి

మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

**హైదరాబాద్,ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):** :తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల పంటలు సాగు కాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాల్లో ఉన్న అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న .మిగతా 2లో...





# జనం గుండెల్లో చిరస్థాయిగా పెద్ది

ఆ కుటుంబానికి అండగా బీఆర్ఎస్

నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది పేరు పెట్టడం ఖాయం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్

విగ్రహం గద్దె కూల్చివేతపై శ్రేణుల తీవ్ర ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్

**నర్సంపేట/నల్లబెల్లి ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):** నర్సంపేట అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని చెప్పారు. పెద్ది సంస్మరణ సభను ఆయన స్వగ్రామమైన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు.మిగతా 2లో...

## పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

వడ్డీలేని రుణంగా 50 వేల చొప్పన అందిస్తాం

పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయం

టొబాకో బోర్డు కార్యాలయంలో సమీక్షలో మంత్రి అచ్చన్నాయుడు



**గుంటూరు, ఆగస్టు 10 (,(ప్రజావినికిడి):**పొగాకు రైతులకు ఒక్కొక్కరికి రూ.50 వేలను వడ్డీ లేకుండా రుణం రూపంలో అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. రెండేళ్ల పాటు వడ్డీ లేకుండా రూ.50వేలు ఇస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తరఫున క్వింటాలుకు రూ.1000లను అందజేస్తామని తెలిపారు. పొగాకు కొన్న 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది పొగాకు సాగు 80 మిలియన్ 2లో...

## భూభారతితో రైతులకు ప్రజాప్రభుత్వం భరోసా

ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు

ఎక్కడా కార్యాలయ భవనాల నిర్మాణమేదీ

గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పొంగులేటి

హుస్నాబాబ్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ప్రారంభం

**హనుమకొండ, ఆగస్టు 10,(ప్రజావినికిడి):** రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు.

జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు.మిగతా 2లో...



# భూభారతితో రైతులకు ప్రజాప్రభుత్వం భరోసా





**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రైతన్నల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్నదాతను రాజు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గడిచిన రెండున్నరేండ్లలో వేల కోట్లు రైతన్నల కోసం ఖర్చు చేశామని, కనీవినీ ఎరగని విధంగా పంటలు పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని స్టోర్ చేసే కెపాసిటీ లేకపోయినా.. చివరి గింజ వరకు కొంటామన్న ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతులకు సంకెళ్లు వేసి, వరి వేస్తే ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులు.. నేడు ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేస్తూ పాదయాత్రలతో తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని, పదే పదే ఈ మాట చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్ ప్రచారాలు చేస్తూ ఎద్దేవా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో పిల్లలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి..భూభారతి ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. మూడు, నాలుగు విడతల్లో వ్యవసాయ భూములతో పాటు మిగతా ఆస్తులను కూడా మ్యాపులతో సహా అందజేస్తామని, గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.ఎలాంటి స్వార్థం లేకుండా రైతుల కోసం పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన.. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీరు తక్కువగా వినియోగించే పంటలనే సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయానికి శంకుస్థాపన మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని మంత్రులు కలిసి ప్రారంభించడం జరిగింది. హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సహచర మంత్రులు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పేయి,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని..
# సీఎం రేవంత్‌రెడ్డి మహావరుణయాగం





**మొదటిపేజీ తరువాయి**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అర్చకులు, సిద్ధాంతులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం యాగాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్టతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు చెందిన 108 మంది వేద పండితులు, రుత్వికులు, అర్చకులు యాగ క్రతువులో పాల్గొన్నారు. ఇందుకోసం 11 ప్రత్యేక హోమగుండాలను ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున 4 గంటలకు మంత్రోచ్ఛారణలు, సంకల్పంతో ప్రారంభమైన యాగంలో వరుణ జపాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.45 గంటలకు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్ హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు యాగశాల వద్దకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. యాగ ప్రాంగణానికి చేరుకున్న సీఎం దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నిర్ణయించిన శుభ ముహూర్తం ప్రకారం సాయంత్రం 3.20 నుంచి 3.24 గంటల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాక్రతువు ఏర్పాట్లను నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.

# తమిళ గీతానికే తొలి ప్రాధాన్యం

**: కేంద్రం ఆదేశాలపై విజయ్ ప్రభుత్వం సంచలన తీర్మానం**

**ఆగస్టు 10,(ప్రజావినికిడి):**
తమిళనాడులోని అన్ని అధికారిక కార్యక్రమాల్లో ఇకపై రాష్ట్ర గీతం 'తమిళ తాయ్ వాళ్తు'కే ప్రథమ ప్రాధాన్యం లభించనుంది. కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ సోమవారం తమిళనాడు శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. రాష్ట్రంలోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ నిబంధన వర్తిస్తుంది.ముఖ్యమంత్రి విజయ్ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు దీనికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్ వాయిస్ ఓటు ద్వారా ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, తమిళ భాష తమ రాష్ట్రానికి ప్రాణనాడి, భావోద్వేగం, అస్తిత్వమని అభివర్ణించారు. "తమిళం మన గర్వం, తమిళం మన శక్తి. 'తమిళం' అన్న పదం యావత్ తమిళనాడును ఏకతాటిపైకి తెస్తుంది. తమిళ తాయ్ వాళ్తుకు రాష్ట్రంలో ప్రథమ స్థానం ఉండాలి, దానికి అగ్రపీఠం వేయడం మా హక్కు" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, తమిళ భాషాభిమానం దేశభక్తి పరస్పర విరుద్ధం కావని ఆయన పేర్కొన్నారు.అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గీతానికి ముందు జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక సూచన చేసింది. రాష్ట్ర గీతంతో పాటు జాతీయ గీతం లేదా గేయం ఆలపించాల్సి వస్తే, జాతీయ గేయానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సాంస్కృతిక మూలాలను పరిరక్షించేందుకు ఈ తీర్మానం చేశామని, ఇది రాజ్యాంగం కల్పించిన భాషా, సాంస్కృతిక హక్కులకు అనుగుణంగానే ఉందని ప్రభుత్వం వివరించింది. ఈ నూతన తీర్మానంతో, కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతం, ముగింపులో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయం ఇకపై చట్టబద్ధంగా అమలుకానుంది.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

**మొదటిపేజీ తరువాయి**
కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయించామని అన్నారు. దీన్ని కూడా రాజకీయం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా పని చేసిన గొడ్డలి పార్టీ అధినేత లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు.గుంటూరు జిల్లాలోని టొబాకో బోర్డు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొగాకు రైతుల సమస్యలు, ధరలు, కొనుగోళ్ల తీరుపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయులు, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టొబాకో బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో పొగాకు ధరలు తగ్గినా, చేసిందేమీ లేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ హయాంలో కేవలం 11 మిలియన్ కిలోలు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నారని ప్రస్తావించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే పొగాకు రైతులకు మేలు జరిగిందని తెలిపారు. రైతులు ఈ విషయం గుర్తించాలని.. వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. పొగాకు నాణ్యత నిర్ధారణ కోసం ఐదుగురు సభ్యుల కమిటీ వేశామని వెల్లడించారు. గ్రేడ్ తక్కువని చెప్పి వ్యాపారులు ఇష్టారాజ్యంగా చేసేందుకు వీల్లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

**మొదటిపేజీ తరువాయి**
సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి, సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందాలని, దానికోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుంచి మోటర్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎల్‌నినో వల్ల తక్కువ వర్షపాతం, మరోవైపు ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. వానాకాలం పంట సాగుకు సాగునీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 6.9 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందన్నారు.మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరుకు నీటిని నింపి ఃూఖాఖ ఃండఇ-2లోని ఆయకట్టుకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని లేఖలో కోరారు. గత యాసంగి పంటలో కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలో 4 లక్షల ఎకరాలు సాగైన విషయం గుర్తించి, ఈ వానాకాలం పంటకు, అదేవిధంగా వచ్చే యాసంగి పంటకు కూడా సాగునీరు అందేలా కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.
-------------

# తెలంగాణలో ముగిసిన సర్

**మొదటిపేజీ తరువాయి**
దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ పక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.
-------------

# ఆగస్టు 17 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి**
నేపథ్యంలో ఈ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.
నోటిఫికేషన్ ప్రకారం, ఆగస్ట్ 17న ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకే పరిమితమైన వైసీపీకి ప్రతిపక్ష నేత (ఎల్ఓపీ) హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఎల్ఓపీ హోదా కల్పించనంత వరకు అసెంబ్లీకి హాజరయ్యే ప్రసక్తే లేదని ఆ పార్టీ ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రజల గొంతుకను బలంగా వినిపించాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించకపోవడం వారి అవివేకమే అవుతుందని జగన్ గతంలో వ్యాఖ్యానించారు. ఈ హోదాకు సంబంధించిన అంశం ప్రస్తుతం హైకోర్టులో విచారణ దశలో ఉంది.అయితే, అసెంబ్లీకి దూరంగా ఉన్నప్పటికీ శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని వైసీపీ నిర్ణయించింది. మండలిలో తమకు పూర్తి మెజారిటీ ఉండటంతో, వివిధ ప్రజా సమస్యలపై ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా, మెగా డీఎస్సీ-2025లో చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలపై మండలిలో గళం విప్పనుంది.ఈ అంశంపై తక్షణమే సీబీఐ విచారణ జరపాలని, పారదర్శక దర్యాప్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. అయితే, తాము డీఎస్సీ పరీక్షను రద్దు చేయాలని గానీ, ఇప్పటికే నియామకమైన అభ్యర్థులను తొలగించాలని గానీ కోరడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. దీంతో ఈ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది.

# పార్లమెంట్ లో ప్రతిపక్షాల ఆందోళన

**మొదటిపేజీ తరువాయి**
తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే నాలుగు బిల్లులను ప్రవేశపెట్టారు.న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ట్రిబ్యునల్స్ రిఫార్మ్స్ బిల్లును, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. గనులు, ఖనిజాల సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కేరళం పేరు మార్పు బిల్లును హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్, నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సవరణ బిల్లును మంత్రి మురళీధర్ మోహల్ ప్రవేశపెట్టారు. అనంతరం సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. దీంతో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే ఎటువంటి చర్చ లేకుండానే ట్రిబ్యునల్స్ రిఫార్మ్స్ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రతిపక్షాలు సభ సజావుగా సాగేందుకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. దీనికి ప్రతిపక్ష ఎంపీ కె.సి వేణుగోపాల్ స్పందిస్తూ చర్చకంటే ముందు విద్యార్థులపై క్రూరమైన దాడి గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభను నేటి(మంగళవారం)కి వాయిదా వేశారు. సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి లోక్‌సభ కార్యక్రమాలు ప్రతి రోజూ వాయిదాపడుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు ఎనిమిది బిల్లులు ప్రవేశపెట్టగా ఆరు బిల్లులు ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందాయి.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ "దాదాపు 20 రోజులు గడిచినా సమాధానం చెప్పేందుకు అమిత్ షా పార్లమెంటుకు రాలేదు. చర్చ కోసం ప్రతిపక్షం ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానాన్ని తిరస్కరించారు. ఆయన మౌనం పొరపాటు కాదు.. అది హింసకు ఆమోదం తెలపడమే. ఆయన దోషి అయినా అయి ఉండాలి లేదా అసమర్థుడైనా అయి ఉండాలి. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఆయనను జవాబుదారీగా నిలబెట్టే వరకు మా పోరాటం ఆగదు" అని అన్నారు.

**రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్**
మరోవైపు రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొంది. సభను ప్రారంభించిన వెంటనే ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. రామ మందిర విరాళాల చోరీపై ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. రామ మందిర విరాళాల చోరీ, నిరసనకారులపై పెల్లెట్ గన్‌ల వాడకం వంటి అంశాలను లేవనెత్తేందుకు ప్రయత్నించగా చైర్మెన్ అనుమతించకపోవడంతో ప్రతిపక్ష పార్టీల సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. అదే సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'ది బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ బిల్లు-2026'ను సభలో చర్చకు ప్రవేశపెట్టారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు రావాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు హోరెత్తించారు. ప్రతిపక్షాల ఆందోళనతో డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ వెంటనే సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. మధ్యాహ్నం 2.15 గంటలకు సభ తిరిగి సమావేశం కాగా వలసవాద కాలం నాటి చట్టం స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చే బిల్లును నిర్మలా సీతారామన్ చర్చకు పెట్టారు. అయితే ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కొన్ని అంశాలను లేవనెత్తాలని ప్రయత్నించగా, ఎంపీలు కేవలం బిల్లుపై మాత్రమే మాట్లాడాలని సభాపతి స్పష్టం చేశారు. చర్చ అనంతరం బిల్లును ఆమోదించి, సభను నేటి (మంగళవారం)కి వాయిదా వేశారు.

# జనం గుండెల్లో చిరస్థాయిగా పెద్ది

**మొదటిపేజీ తరువాయి**
కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరై పెద్ది చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహనీయుడని కొనియాడారు. 'ఎంతకాలం బతికాం అన్నది కాదు, ఎలా బతికాం అన్నదే ముఖ్యం. లక్షలాది మంది నీరాజనాలు పలకడమే పెద్ది ప్రజాదరణకు నిదర్శనం' అని చెప్పారు. కరోనా విపత్కర సమయంలోనూ నర్సంపేటలో ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు. నర్సంపేటలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేసిన పెద్ది కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత పార్టీ తీసుకుంటుందని భరోసానిచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 ఆగస్టు 2026

## ఘనంగా 104 వ సబ్జిమండి వార్షిక బోనాల మహోత్సవం..



**చార్మినార్,(ప్రజావినికిడి):** నల్ల పోచమ్మ, మాత మహంకాళి దేవి అమ్మవార్లకు భక్తి భావంతో బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందనీ ఇక్కడి 14 బస్తీల వాసులు ఒక కమిటీగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఆషాడ మాసం చివరి ఆదివారం అమ్మవారికి సామూహిక బోనాలు సమర్పించడం ఒక ఆనవాయితీగా పాటిస్తున్నారనీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కట్ట లింగం తెలిపారు.సబ్జిమండి నల్ల పోచమ్మ మహంకాళి దేవి మందిరం ఉమ్మడి ఆలయాల ఆధ్వర్యంలో 104 వ వార్షిక బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు మహంకాళి ఆలయం నుండి మహిళలు సామూహికంగా బయలుదేరి నటరాజ్ నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారని వెల్లడించారు.ఈ సందర్భంగా ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాన్ని అతి సుందరంగా అలంకరణ చేసి జానపద కళాకారుల నృత్యాలూ, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాల సందడి నడుమ వేషధారణ నడుమ మహిళలు, చిన్నారులు, యువకులు ఎంతో ఉత్సాహంగా వెంటరాగా ఊరేగింపును ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి, బండి సంజయ్ , పోచారం శ్రీనివాస్ రెడ్డి,కౌసర్ మొయినుద్దీన్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లె రాంకుమార్, కోశాదికారి చింత శ్రీకాంత్,కమిటీ నలహాదారులు కట్ట రాజయ్య, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్,కట్ట నర్సింగరావు, ఆవుశెట్టి శ్యాంసుందర్,గుడుమని అశోక్ కుమార్,గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్, దొర్తుల శ్రీనివాస్, పూజ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొని అగ్గనూరు విశ్వంకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వం నాకు ఎంతో ఆప్తుడు ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచే మంచి మనసున్న వ్యక్తి. ప్రజా సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ,తన వంతు సహాయం అందించేందుకు ముందుండే స్వభావం ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.
అనంతరం అగ్గనూరు విశ్వంకు శాలువ కప్పి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, రఘుమారెడ్డి, సర్వర్ పాషా, నవీన్ కుమార్, అగ్గనూర్ రవితేజ,వెంకట్ సాయి,విష్ణు మిల్క్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అగ్గనూరు విశ్వం ప్రజలతో సన్నిహితంగా ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.
జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది. విశ్వంకు పలువురు శుభాకాంక్షలు తెలియజేసి ఆయనకు తమ అభిమానాన్ని చాటుకున్నారు

## లింగందాన గ్రామ రైతునలను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### రైతులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**కేశంపేట,(ప్రజావినికిడి):**మండల పరిధిలోని లింగందన్న గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాములు తగలబడి తీవ్రంగా నష్టపోయిన నాగిళ్ళ క్రిష్ణ,నాగిళ్ళ నర్సిమ,నాగిళ్ల జంగయ్య తదితర రైతులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి,బాధితులను పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును,నష్టపోయిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కష్టాల్లో ఉన్న రైతు కుటుంబాలకు తన వంతు సహాయంగా తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..





**మేడ్చల్, (ప్రజావినికిడి):** చెంగిచెర్ల డిపోలో బస్,ఆటో డ్రైవర్లకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు.జే.సీ.ఐ. ఇండియా చేపట్టిన సస్టైనబుల్ షిప్పింగ్ కార్యక్రమంలో భాగంగా జే.సీ.ఐ. హైదరాబాద్ చేంజ్ మేకర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.జే.సీ.ఐ. ఇండియా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జేసీ సురేష్ గోంప పాల్గొని స్టీల్ బాటిళ్లను పంపిణీ చేశారు.ప్రతిరోజూ విధుల్లో భాగంగా ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించే బస్,ఆటో డ్రైవర్లకు స్టీల్ బాటిళ్లను అందించి..ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించారు.
వైస్ ప్రెసిడెంట్, జే.సీ.ఐ. ఇండియా సురేష్ గోంప,గౌతమ్ కుమార్ జైన్, జోన్ ప్రెసిడెంట్ ఇద్దరు మాట్లాడుతూ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యతని.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జోన్ వైస్ ప్రెసిడెంట్స్ మహేందర్, జయంత్జే.సి.ఐ హైదరాబాద్ చేంజ్ మేకర్స్ చార్టర్ ప్రెసిడెంట్, పెంట శ్రవణ్ కుమార్ , ప్రెసిడెంట్ రవి ముప్పిడి,సెక్రటరీ రాజు నెల్లూరు, వైస్ ప్రెసిడెంట్ రాము గొడుగు, జూనియర్ జేసీ దీక్షిత్ ,శ్రీహిత్, తదితరులు పాల్గొన్నారు

# మెలూహా నుంచి 'అర్థ సూత్రం'

## ఏఐ ఆధారిత వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదిక






**బెంగళూరు,(ప్రజావినికిడి):** బెంగళూరుకు చెందిన ఏఐ ఆధారిత జ్యోతిష్య వేదిక మెలూహా 'అర్థ సూత్రం' పేరుతో వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదికను ప్రారంభించింది. వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో అనుసంధానించి, వ్యక్తుల ఆర్థిక సామర్థ్యం,వృత్తి అభివృద్ధి, ఆదాయ అవకాశాలు, సంపదకు సంబంధించిన ధోరణులపై వ్యక్తిగతీకరించిన అవగాహనను అందించడం ఈ నివేదిక లక్ష్యమని సంస్థ తెలిపింది.
వ్యక్తి జన్మకుండలి, గ్రహాల ప్రభావాలు, సంపద, ఉద్యోగం, ఆదాయం,ఆర్థిక అవకాశాలకు సంబంధించిన జ్యోతిష్య కలయికలను విశ్లేషించి'అర్థ సూత్రం'ద్వారా వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. సంపద యోగాలు, అనుకూలమైన ఆర్థిక కాలాలు, వృత్తి మరియు ఆదాయ సామర్థ్యంతో పాటు వ్యక్తిగత పరిహారాలు, సూచనలను కూడా నివేదిక అందిస్తుంది.
సంపదకు సంబంధించిన జ్యోతిష్య మార్గదర్శకత్వంపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని మెలూహా తెలిపింది.సంస్థ ప్లాట్‌ఫామ్‌లోని మొత్తం ప్రశ్నల్లో దాదాపు 15 శాతం సంపదకు సంబంధించినవే కాగా,గత 12 నెలల్లో ఇటువంటి ప్రశ్నలు 50 శాతానికి పైగా పెరిగినట్లు పేర్కొంది. సంపదకు సంబంధించిన మార్గదర్శకత్వం కోరుతున్న వారిలో 65 శాతం మంది 25-44 సంవత్సరాల వయస్సు గలవారేనని సంస్థ వెల్లడించింది.
సంక్లిష్టమైన జ్యోతిష్య విశ్లేషణలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో తమ ఏఐ సాంకేతికత సహాయపడుతుందని మెలూహా పేర్కొంది. సంప్రదాయ జ్యోతిష్యాన్ని భర్తీ చేయడం కాకుండా, వ్యక్తిగతీకరించిన జ్యోతిష్య మార్గదర్శకత్వాన్ని మరింత సులభంగా అందించేందుకు ఏఐని సహాయక సాంకేతికతగా ఉపయోగిస్తున్నామని సంస్థ తెలిపింది.
మెలూహా వ్యవస్థాపకుడు, సీఈఓ విక్రమ్ లభే మాట్లాడుతూ, సాంకేతికత సంప్రదాయ వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని భర్తీ చేయకుండా మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తమ ఉద్దేశమని తెలిపారు.'అర్థ సూత్రం'వ్యక్తుల సంపదకు సంబంధించిన బలాలను గుర్తించడం, ఆదాయ అవకాశాలను తెలుసుకోవడం, ఆర్థిక ధోరణులను అర్థం చేసుకోవడంలో సహాయపడే వ్యక్తిగత మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని చెప్పారు.
ప్రస్తుతం మెలూహా 190 దేశాల్లో 30 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని సంస్థ తెలిపింది. సంబంధాలు, కెరీర్,వ్యక్తిగత అభివృద్ధి, సంపద తదితర అంశాల్లో ఏఐ ఆధారిత వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తోంది.

# చౌదరిగుడ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

**కన్నులపండుగగా ఆషాఢ బోనాల మహోత్సవాలు..**

**అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలి..**

**టిడిపి పోలిట్ సభ్యులు, బక్కని నరసింహులు..**



**శంషాబాద్,(ప్రజావినికిడి):**
మన సంస్కృతికి,సాంప్రదాయాలు,ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగ చౌదరిగుడ గ్రామంలో అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహణ,గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో ప్రజా వినికిడి పత్రిక విలేఖరి మల్చలం రమేష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే నర్సింహులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ ఆడపడుచులు ఆధ్యాత్మిక నిష్టతో,భక్తిప్రపత్తులతో బోనాలను శిరస్సున ధరించి, తొట్టెల ఊరేగింపులు, శివసత్తుల పూనకాల నడుమ ఆలయానికి చేరుకున్నారు.
బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,అనుమారి వెంకటయ్య, శంకర్,దాసు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక సేవలో ఎప్పుడు ముందుంటా

## : చైతన్యపురి బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్






**చైతన్యపురి, ఆగస్టు,10 (ప్రజావినికిడి):**
సామాజిక సేవలో ఎప్పుడు ముందుంటానని చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా మహేష్ యాదవ్ జన్మదిన పురస్కరించుకొని చైతన్యపురి లోని వారి నివాసం వద్ద మెగా హెల్త్ క్యాంపు,రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్ శ్రేయోభిలాషులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు.అలాగే పేద ప్రజల కు అన్ని రకాల ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని బీపీ, షుగర్,అన్ని రకాల కొత్త పరీక్షలను, ఆర్తోపెడిక్ పరీక్షలు కిడ్నీకి సంబంధించిన పరీక్షలు చేయించుకున్నారు.అలాగే నేత్ర పరీక్షలు కూడా నిర్వహించారు. అవసరమైన వారికి 50 శాతం రాయితీతో కళ్లద్దాలు కూడా అందించారు.అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో డివిజన్లోని ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం మహేష్ యాదవ్ మాట్లాడుత, తనను ఆశీర్వదించడానికి వచ్చిన శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. నా రాజకీయ ప్రస్థానంలో అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నానని పేర్కొన్నారు. డివిజన్లోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నాకు తన వంతు సహాయం చేస్తున్నానని అన్నారు.ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాకు ఉంటుందని ఆయన అన్నారు. నిరంతరం చైతన్యపురి డివిజన్ ప్రజల యోగక్షేమాలే తనకు ముఖ్యమని పేర్కొన్నారు.
నా పుట్టినరోజు సందర్భంగా నన్ను ప్రేమతో, ఆప్యాయతతో ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.ప్రజల కోసం,ప్రజల మధ్య, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నా శక్తి మేరకు నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్,కోసం సత్యనారాయణ, జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి,తోట శ్రీనివాస్ యాదవ్,లింగల రాహుల్ గౌడ్, చెనగోని రవీందర్ గౌడ్,నిఖిల్ గౌడ్, లక్కీ గౌడ్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, పోచబోయిన సురేష్ యాదవ్, తోట సురేష్ యాదవ్,తోట గోపాల్ యాదవ్, గొల్ల శ్రీనివాస్ యాదవ్,సునీల్ గౌడ్,విజయ్ కుమార్,తోట రాజు యాదవ్, ఎలవర్తి రాజేష్, తోట మహేందర్ యాదవ్, రాములు యాదవ్, బిఆర్ఎస్ అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దాం,దేశభక్తిని చాటుదాం -తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**






**షాద్ నగర్,ఆగస్టు10,(ప్రజావినికిడి):** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.శాద్‌నగర్ నియోజకవర్గంలో హర్ ఘర్ తిరంగా నియోజకవర్గ ఇంచార్జ్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు ప్యాట అశోక్, ఇస్నా శ్రీనివాస్, విట్యాల్ నరసింహ,మల్చం మురళి, మటం ఋషికేశ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశవ్యాప్తంగా జాతీయ స్ఫూర్తిని పెంపొందిస్తోందన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవడంతో పాటు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.వికసిత భారత్ లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు అంకితభావంతో పనిచేయాలని, కొత్త తరాలకు జాతీయ భావన, జాతీయ స్ఫూర్తి, స్వాతంత్ర్య వీరుల చరిత్రను పరిచయం చేయాల్సిన బాధ్యత మనందరిదేనని అన్నారు.తరువాత అందరూ కలిసి జాతీయ జెండాను ఎగరవేసి శాద్‌నగర్ నియోజకవర్గంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా నెల్లి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తన ఇంటిపై కూడా జాతీయ జెండాను ఎగరవేశారు.
శాద్‌నగర్ నియోజకవర్గంలో హర్ ఘర్ తిరంగా యాత్రతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇళ్లపై తిరంగాను ఎగరవేసి దేశ సమగ్రత,ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వినోద్ కుమార్, చెవుల భాస్కర్,నరసింహ,శ్రీహరి గౌడ్, మంగా విజయ్,రామకృష్ణ యాదవ్,కొత్త సతీష్,సందీప్ యాదవ్,సురేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# కొందుర్గు మండలంలో ఘనంగా ప్రారంభమైన “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం

**ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి జాతీయ ఐక్యతను చాటాలి: కక్కునూరు వెంకటేష్ గుప్తా**





**కొందుర్గు, (ప్రజావినికిడి):**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొందుర్గు మండలంలో “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్త.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి భారతీయుడిలో దేశభక్తి,జాతీయ ఐక్యత,సమైక్యతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు.ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలి.. ప్రతి గుండెలో భారతదేశం నిలవాలి. జాతీయ జెండా మన గౌరవానికి, మన ఐక్యతకు ప్రతీక.ప్రతి కార్యకర్త తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా దేశభక్తిని చాటాలని ఆయన అన్నారు.మండలంలోని ప్రతి గ్రామం,ప్రతి ఇల్లు మువ్వన్నెల జెండాతో కళకళలాడేలా కార్యకర్తలు ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం,
కో కన్వీనర్ కార్తిక యాదవ్,
సీనియర్ నాయకులు గుండేటి శివారెడ్డి,సున్నాల అంజయ్య, కారుకొండ సుధాకర్,లొద్దిల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్,రఘునాథ్ రెడ్డి,గోపి నర్సింలు,గాలి శివకుమార్, శ్రీనివాస్,వెంకటేష్,గిరి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డి గూడ, మజీద్ మామిడిపల్లి

# బోనాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా నందిగామ మండలంలోని వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డి గూడ, మజీద్ మామిడిపల్లి బోనాల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారుఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర్లపల్లి సర్పంచ్ పాండు,మొదలగుడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు,మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న రవీందర్,వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,అపరెడ్డి గూడ మాజీ సర్పంచ్ జేకే నరసింహ,మొదలగుడ ఉపసర్పంచ్ విక్రం రెడ్డి,వార్డ్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డి గూడ, మజీద్ మామిడిపల్లి గ్రామాల,పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జూకల్ లో ఘనంగా బోనాల పండుగ సంబరం

**సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, బిఆర్ఎస్ అధ్యక్షుడు జంగారెడ్డి సారథ్యంలో ఘనంగా బోనాల సంబరం**





**శంషాబాద్, ఆగస్టు10, (ప్రజావినికిడి):**శంషాబాద్ మండల పరిధిలోని జుకల్ గ్రామంలో గ్రామా సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, మరియు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగారెడ్డి ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు అంగరంగబైవంగా జరిగాయి. గ్రామస్తులంతా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు జూకల్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు జంగారెడ్డి కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ, పోచమ్మ తల్లి మా గ్రామస్తులందరి చల్లగా చూడాలని వర్షాలు సకాలంలో కురిసి పంటలు సుభిక్షంగా పండాలని పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామస్తులందరూ ఆయుర్ ఆరోగ్యంతో వర్ధిల్లేటట్టు చూడు తల్లి అని వేడుకోవడం జరిగింది అని అన్నారు.

# ‘రెడీ టూ సర్వ్’ వృద్ధాశ్రమానికి అండగా అర్గానో సాఫ్ట్‌వేర్

**9 నెలలుగా క్రమం తప్పని సేవలు - ప్రతి నెలా గ్రాసరీ సరుకుల అందజేత.. - కార్పొరేట్ సామాజిక బాధ్యతకు ఆదర్శంగా నిలుస్తున్న సంస్థ..**

**ఎల్బీనగర్,ఆగస్ట్ 10,(ప్రజావినికిడి):**
సమాజంలో ఆదరణకు దూరమై,చివరి దశలో తోడూ నీడ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.ఈ బాధ్యతను కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తూ ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అర్గానో సాఫ్ట్‌వేర్ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటోంది. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వనస్థలిపురంలోని ‘రెడీ టూ సర్వ్’ వృద్ధాశ్రమానికి గత తొమ్మిది నెలలుగా నిరంతర సహాయాన్ని అందిస్తూ ఆశ్రమంలోని వృద్ధులకు కొండంత భరోసాగా నిలుస్తోంది.






**9 నెలలుగా కొనసాగుతున్న నిరంతర సహాయం**
‘రెడీ టూ సర్వ్’ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలోని పెద్దల అవసరాలను గుర్తించిన అర్గానో సాఫ్ట్‌వేర్ యాజమాన్యం.. గత తొమ్మిది నెలలుగా ప్రతి నెలా క్రమం తప్పకుండా అవసరమైన వస్తువులను అందిస్తోంది. ముఖ్యంగా డైపర్లు,కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువులు, అత్యవసర మందులు తదితరాలను అందిస్తూ వృద్ధుల కనీస అవసరాలకు అండగా నిలుస్తోంది.
వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వారి అవసరాలను కేవలం ఒకసారి సహాయం చేసి వదిలేయకుండా, నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సమయంలో స్పందించడం సంస్థ సేవా కార్యక్రమాల్లోని ప్రత్యేకతగా నిలుస్తోంది.

**లక్షల రూపాయలతో మౌలిక వసతులు**
నెలవారీ నిత్యావసర సరుకుల అందజేతతోనే తమ బాధ్యత పూర్తయిందని అర్గానో సాఫ్ట్‌వేర్ భావించలేదు. ఆశ్రమ నిర్వాహకులు తమకు ఎదురవుతున్న సమస్యలను సంస్థ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. వృద్ధుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని లక్షలాది రూపాయల వ్యయంతో మౌలిక వసతులను సమకూర్చింది.వేసవి కాలంలో వృద్ధులు ఉక్కపోతకు గురికాకుండా ఉండేందుకు ఎయిర్ కూలర్లు, స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేందుకు అధునాతన వాటర్ డిస్పెన్సర్లు ఏర్పాటు చేసింది. వృద్ధుల ఆరోగ్యం, సౌకర్యం, ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ఈ కార్యక్రమాలు ఆశ్రమవాసులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

**‘సేవయే పరమావధి’**
ఈ సందర్భంగా అర్గానో సాఫ్ట్‌వేర్ ఇండియా ఎండీ మధుసూదన్ సెరి మాట్లాడుతూ, వృద్ధుల సౌకర్యం, ఆరోగ్యం, ఆనందమే తమ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజం తమకు ఎంతో ఇచ్చిందని,తిరిగి సమాజానికి తమ వంతు సహకారం అందించడం ప్రతి సంస్థ బాధ్యతగా భావించాలని అన్నారు.
కార్పొరేట్ సంస్థలు కేవలం వ్యాపార కార్యకలాపాలకే పరిమితం కాకుండా సమాజంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా వృద్ధులు, అనాథలు, నిరుపేదలు వంటి వర్గాలకు నిరంతర సహకారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**అర్గానో సిబ్బందికి కృతజ్ఞతలు**
తమ అవసరాలను గుర్తించి అడిగిన వెంటనే స్పందించడంతో పాటు,గత తొమ్మిది నెలలుగా క్రమం తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తున్న అర్గానో సాఫ్ట్‌వేర్ యాజమాన్యానికి ‘రెడీ టూ సర్వ్’ నిర్వాహకులు పెద్ది శంకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ తరఫున ఆశ్రమానికి వచ్చి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న కౌశిక్ మాదిరాజు, విశాల్ సిద్ధి, శ్రీకాంత్ గుడ్డేటి, గౌతమ్ బొగ్గరపు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వృద్ధాశ్రమానికి అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు,ప్రతినెలా నిత్యావసర వస్తువులు అందించడం ఎంతో విలువైన సహకారమని పెద్ది శంకర్ అన్నారు. కార్పొరేట్ సంస్థలు అర్గానో సాఫ్ట్‌వేర్ తరహాలో సామాజిక స్పృహతో ముందుకు వస్తే, సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న మరెంతో మందికి మెరుగైన సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఇతర సంస్థలకు స్ఫూర్తిదాయకం**
అర్గానో సాఫ్ట్‌వేర్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం కేవలం ఒక వృద్ధాశ్రమానికి అందుతున్న సహాయంగా కాకుండా, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తోంది. ఒకవైపు సంస్థ కార్యకలాపాలను కొనసాగిస్తూనే.. మరోవైపు సమాజంలో అండ అవసరమైన వారికి నిరంతర సహకారం అందించడం అభినందనీయం.
వృద్ధులకు అవసరమైన నిత్యావసరాలను అందించడం నుంచి వారి నివాస ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించడం వరకు అర్గానో సాఫ్ట్‌వేర్ చూపుతున్న చొరవ..మరిన్ని కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి స్ఫూర్తినిచ్చేలా ఉంది.

## కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించకుండా

# ఇబ్బందులా.?

**పనులు చేయించుకోవడంలో వేగం.. బిల్లులు చెల్లించడంలో జాప్యం..**

**కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు..**

**కాంట్రాక్టర్ల గోడు కమిషనర్ కు వినిపిస్తే లేదా.?**

**అభివృద్ధి పనులు పూర్తి చేసినా బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన..**

**అప్పులు చేసి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల కోసం ఎదురుచూపులేనా.?**

**చెల్లింపులు ఆలస్యం కావడంతో వడ్డీల భారం పెరుగుతోందని కాంట్రాక్టర్ల ఆందోళన..**

**బిల్లులు నిలిపివేతతో అభివృద్ధి పనులకు బ్రేక్ పడే ప్రమాదం**

**కాంట్రాక్టర్ల ఆర్థిక ఇబ్బందులపై ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి స్పందించాలనే డిమాండ్లు..**

**పనులు చేయించుకుంటారు..**

**బిల్లులు మాత్రం ఇవ్వరు..**

**ఇదేనా పాలన.?**

**పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించి కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని డిమాండ్..**





**హైదరాబాద్, (ప్రజావినికిడి):** ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారుతోందని యం యం సి వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి రవీందర్ సాగర్ అంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పూర్తి చేసి అధికారులకు అప్పగించినప్పటికీ సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మీడియాకు తెలిపారు. ముఖ్యంగా ఎంఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందని ఎంఎంసీ వైస్ ప్రెసిడెంట్, కాంట్రాక్టర్ సంగిశెట్టి రవీంద్ర సాగర్ అన్నారు.

### పనులు మాత్రం వెంటనే కావాలి.. బిల్లులు మాత్రం ఎప్పుడు.?

రోడ్లు,డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు తదితర అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లతో వేగంగా చేయిస్తున్న అధికారులు.. పనులు పూర్తయిన తర్వాత బిల్లుల చెల్లింపులో మాత్రం అదే వేగం చూపడం లేదని రవీంద్ర సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు తమ సొంత పెట్టుబడులు పెట్టి,అప్పులు తీసుకుని, కార్మికులకు జీతాలు చెల్లించి పనులు పూర్తి చేస్తున్నారని, అయితే బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటే వడ్డీలు,ఆర్థిక భారాన్ని ఎవరు భరించాలంటూ ప్రశ్నించారు.

ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు వస్తాయనే నమ్మకంతో బ్యాంకు రుణాలు, వ్యక్తిగత అప్పులు తీసుకుని పనులు చేస్తున్నారు.కానీ పనులు పూర్తయిన తర్వాత బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తే కాంట్రాక్టర్లు ఎలా బతకాలి.? అని ఆయన ప్రశ్నించారు.

### బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలా.?

కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతోందనే ఆరోపణలపై ఎంఎంసీ కమిషనర్ తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బిల్లుల చెల్లింపు ప్రక్రియలో స్పష్టత లేకపోవడం,ఫైళ్లు ఎక్కడ ఉన్నాయో తెలియకపోవడంఅధికారులను కలిసినా సరైన సమాధానం లభించకపోవడం వంటి సమస్యలను కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్నారని రవీంద్ర సాగర్ పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల కోసం కాంట్రాక్టర్లను పిలిచి పనులు చేయించుకోవడం మాత్రమే కాకుండా, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను కూడా నిబంధనల ప్రకారం సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బిల్లులు ఆలస్యమైతే కాంట్రాక్టర్లు తీసుకున్న రుణాలపై వడ్డీలు పెరుగుతాయని, మెటీరియల్ సరఫరాదారులకు చెల్లింపులు నిలిచిపోతాయనికార్మికులకు వేతనాలు ఇవ్వడం కూడా కష్టమవుతుందని వివరించారు.

### కాంట్రాక్టర్ల జీవితాలతో చెలగాటమా.?

అభివృద్ధి పనులు చేయడం కాంట్రాక్టర్ల బాధ్యత అయితే, చేసిన పనులకు బిల్లులు చెల్లించడం అధికారుల బాధ్యత ఆయన అన్నారు. బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తే వారు భవిష్యత్తులో ప్రభుత్వ పనులు చేపట్టేందుకు ఎలా ముందుకు వస్తారు.? అని రవీంద్ర సాగర్ నిలదీశారు.

కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అధికారులు వ్యవహరించాలని ఆయన కోరారు. బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా చిన్న కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారనిపెద్ద సంస్థలకు ఆర్థిక వనరులు ఉండవచ్చని, కానీ చిన్న కాంట్రాక్టర్లు మాత్రం అప్పులు చేసి పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

### పనులు ఆగితే బాధ్యత ఎవరిది.?

కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే భవిష్యత్తులో అభివృద్ధి పనులపై ప్రభావం పడే అవకాశం ఉందని రవీంద్ర సాగర్ హెచ్చరించారు. బిల్లుల చెల్లింపులో జాప్యం కొనసాగితే కాంట్రాక్టర్లు కొత్త పనులు చేపట్టేందుకు వెనుకడుగు వేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

ప్రజలకు అవసరమైన రోడ్లు,డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనులు కాంట్రాక్టర్ల ద్వారానే జరుగుతున్నాయని,కాంట్రాక్టర్లను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం వల్ల చివరకు నష్టపోయేది ప్రజలేనని పేర్కొన్నారు.

### కమిషనర్ సమాధానం చెప్పాలంటున్న కాంట్రాక్టర్లు

కాంట్రాక్టర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలను బహిర్గతం చేయాలని, ఏ పనులకు ఎంత మొత్తం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి,వాటి చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతోంది అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

బిల్లులు చెల్లించడంలో ఏవైనా సాంకేతిక, పరిపాలనా లేదా నిధుల సమస్యలు ఉంటే వాటిని కాంట్రాక్టర్లకు స్పష్టంగా తెలియజేయాలని,సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి వ్యతిరేకులు కాదు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములం. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పనులు చేస్తున్నాం.కానీ చేసిన పనులకు బిల్లులు రాకపోతే మాపై ఆర్థిక భారం పడుతోంది. అధికారులు మా సమస్యను అర్థం చేసుకోవాలి అని సంగిశెట్టి రవీంద్ర సాగర్ పేర్కొన్నారు.

### ప్రభుత్వం జోక్యం చేసుకోవాలంటూ డిమాండ్

ఎంఎంసీ పరిధిలో కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించాలని, వాస్తవంగా పనులు పూర్తయి, నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.బిల్లుల చెల్లింపులో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం జరిగితే దానిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బిల్లులను మాత్రం ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి వేచి పెట్టడం వల్ల అభివృద్ధి పనుల నాణ్యత,వేగం, భవిష్యత్ టెండర్లపై ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

---

#### ఐదవ రోజు సీపీఐ ఆధ్వర్యంలో నాగోల్ లో

## “బద్లావ్ జరూరీ హై“ కార్యక్రమం

#### జీ.దామోదర్ రెడ్డి,సీపీఐరాష్ట్ర సమితి సభ్యులు..



**నాగోల్,(ప్రజావినికిడి):**భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పిలుపు మేరకు ఆగస్టు 6 నుండి 14 వరకు నిర్వహిస్తున్న బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు అంతం పలుకాలి..అనే పాదయాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా నేడు నాగోల్ డివిజన్ లో జైపూరి కాలనీ ఫేస్ 1,2,అజయ్ నగర్,బీరప్ప గడ్డ లోని ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, సీపీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కరపత్రాల ప్రచారంలో భాగంగా రైతులు, కార్మికులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించామన్నారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం,కార్మిక హక్కులను నాలుగు లేబర్ కోడ్ల ద్వారా బలహీనపరుస్తోందన్నారు. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందన్నారుప్రజల జీవనోపాధిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి ఎండీ. బషీర్ అలీ, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర,సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి,రాములు, లలిత, యాదగిరి, మల్లేష్, మొహాఫీస్, ఫాతిమా బీబీ,ఆదినారాయణ, ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ మండల కార్యదర్శి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

---

### బాధిత భార్య కు ఎల్ఓసి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కె.డి.నందు నివాసం ఉండే ప్రసాద్ ఊపిరితిత్తులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి వారి చికిత్సకు అవసరమైన వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా దరఖాస్తు చేయించారు.దానికి గాను రూ.2,60,000 (రెండు లక్షల అరవై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.(ఎల్ ఓ సి) మంజూరు కాగా ఆ చెక్కును బాధిత భార్య ధనలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డిమాట్లాడుతూ, పేద ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు సహాయం చేసే అవకాశం లభించిందన్నారుఅనంతరం బాధిత భార్య మాట్లాడుతూ, మా వారి ఆరోగ్య సమస్య విషయంలో సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.చికిత్స కోసం చెక్కు అందించడంలో ఆయన చూపిన మద్దతు జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,పండల రాజశేఖర్,మంద రాజశేఖర్ రెడ్డి,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# వాజేడు కర్రెగుటల్లో తెలంగాణ డీజీపీ పర్యటన

**కర్రెగుటలో అభివృద్ధికి సువర్ణ అధ్యాయానికి డిజిపి అడుగులు..**

**హింసకు స్వస్తి.. సమాజంలో భాగస్వామ్యం కావాలని డిజిపి సివి ఆనంద్ సందేశం..**

**లొంగిపోవాలని గణపతి దంపతులకు పోలీసుల పిలుపు..**

**కాకరాల సమత కు 20 లక్షల రూపాయల చెక్ అందజేత.**





**వాజేడు,ఆగస్టు 11,(ప్రజావినికిడి):**

పునరావాస విధానంతో ఇప్పటివరకు లొంగిపోయిన 23 మందికి రూ.2 కోట్ల వరకు సాయం.

ఆపరేషన్ కగార్ తో తెలంగాణ ఆంధ్ర చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతాలలో ఉన్న కర్రెగుట్టలను జల్లెడ పట్టిన భద్రతా బలగాల కృషి వమ్ము కాలేదు.నాడు కర్రెగుట్టల దండకారణ్యంలో తుపాకుల మోతలతో తూటాల వర్షం కురిసి రక్తమోడిన నేల నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో లొంగిన మావోయిస్టుల కంచుకోటలో నేడు అభివృద్ధికి బాటలు పడుతున్నాయి.

**ఏప్రిల్ 7న కర్రెగుటలలోని సిఆర్పిఎఫ్ 39**

పామునురు బెటాలియన్ ను అప్పటి డిజిపి బి.శివధర్ రెడ్డి సందర్శించి మారుమూల ప్రాంతాల అభివృద్ధి నాంది పలికితే.. సోమవారం కర్రెగుట్టల పర్యటనకు వచ్చిన డీజీపీ సివి ఆనంద్ మరో అడుగు ముందుకు వేసి పామునురు బెటాలియన్ ను దాటి చెలిమల, డోలి,తడపాల మీదుగా సుమారు 28 కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించి కర్రెగుటలలో శాశ్వత అభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

**డీజీపి పర్యటన సాగిందిలా..**

డీజీపి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కర్రేగుట్టల్లో ఆయన పర్యటించారు. ఆదివారం రాత్రి జిల్లాకు చేరుకున్న డిజిపి జిల్లాలోనే బస చేసి సోమవారం ఉదయం పామునూరు 39 సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపునకు చేరుకున్న ఆయన పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

అక్కడి నుంచి కర్రేగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలించారు. పామునూరు, చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించి అక్కడ జెండా ఎగురవేసి, శాంతికపోతాలని గాల్లోకి వదిలారు. ఈ క్రమంలో అక్కడ

పనుల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పామునూరులో నివాసం ఉంటున్న గుత్తి కోయలకు బియ్యం, దుప్పట్లు అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పునరావాస విధానాలతోనే భారీ సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటు.

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ,మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా అడుగులు వేశామని తెలిపారు. మావోయిస్టుల కంచుకోటలుగా ఉన్న ప్రాంతాలను ఖాళీ చేయించామని, కొందరు ఎన్కౌంటర్లలో మృతి చెందగా..

ప్రభుత్వం తీసుకొచ్చిన పునరావాస విధానాలతో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కూడా అందించామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతం అరణ్య ప్రాంతమైనప్పటికీ అటవీశాఖతో కలిసి చూడదగ్గ ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని డీజీపీ వెల్లడించారు.

సమత భర్త పటేల్ సుధాకర్‌రెడ్డి మావోయిస్టు పార్టీలో సీనియర్ క్యాడర్‌గా, మిలిటరీ కమిషన్,పార్టీ ఇంటెలిజెన్స్ విభాగాల్లో కీలకంగా పనిచేసినట్లు డీజీపి తెలిపారు. 2010లో జరిగిన ఎదురుకాల్పుల్లో సుధాకర్‌రెడ్డి మృతి చెందినట్లు చెప్పారు.సరెండర్ క్యాడర్‌కు ప్రభుత్వం అండ

మావోయిస్టుల పునరావాసంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తోందని డిజిపి సీవీ ఆనంద్ తెలిపారు. సరెండర్ అయిన వారికి ఆర్థిక సాయం, సామాజికంగా స్థిరపడేందుకు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఉచిత వైద్య చికిత్స కోసం ఆరోగ్య రక్షణ కార్డులు జారీ చేసి పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

**ఉపాధి.. శిక్షణ.. రుణాలు**

సరెండర్ అయిన వారు గౌరవప్రదంగా జీవించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని డిజిపి తెలిపారు. వృత్తి లేదా వ్యాపారం చేయాలనుకునే వారికి శిక్షణతో పాటు రుణాలు అందించి స్వయం ఉపాధికి సహకరిస్తామన్నారు.ఆరోగ్య, కేసులు లేదా ఇతర సమస్యలు ఉంటే పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. సరెండర్ అయిన వారిని పూర్తిగా జనజీవన స్రవంతిలో కలపడం పునరావాస విధానం లక్ష్యమన్నారు.

23 మందికి రూ.2 కోట్ల వరకు సాయం పునరావాస విధానం కింద ఇప్పటికే 23 మంది సరెండర్ అయిన మావోయిస్టులకు దాదాపు రూ.2 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించినట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ,పార్టీ మెంబర్ లేదా ఇతర క్యాడర్ అనే తేడా లేకుండా సరెండర్ తర్వాత సాధారణ జీవితంలో స్థిరపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు.

గణపతి దంపతులకు పోలీసుల పిలుపు మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి,ఆయన భార్యతో పాటు అండర్‌గ్రౌండ్‌లో ఉన్న సీనియర్ నాయకత్వం హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పోలీసులు మరోసారి విజ్ఞప్తి చేశారు.ములుగులోనే సమావేశం ఎందుకంటే..

మావోయిస్టు కార్యకలాపాలకు గతంలో కీలకంగా ఉన్న ప్రాంతం కావడంతో హైదరాబాద్‌కు బదులుగా ములుగులో కార్యక్రమం నిర్వహించినట్లు డిజిపి సివి ఆనంద్ తెలిపారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య దట్టమైన అటవీ ప్రాంతం గతంలో మావోయిస్టు కార్యకలాపాలకు కారిడార్‌గా ఉండేదని,ఈ ప్రాంతంలో పర్యటించి సరెండర్ క్యాడర్‌తో నేరుగా మాట్లాడినట్లు చెప్పారు.వారి సమస్యలు, పునరావాస విధానంలోని లోపాలు,కేసుల సమస్యలను తెలుసుకున్నామని,అవసరమైతే కేంద్ర,ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు.

హింసకు స్వస్తి.. సమాజంలో భాగస్వామ్యం కావాలి మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచి సమాజంలో కలిసిపోవాలని డిజిపి సీవీ ఆనంద్ పిలుపునిచ్చారు. సరెండర్ అయిన వారు తిరిగి అండర్‌గ్రౌండ్ బాట పట్టకుండా కుటుంబాలతో కలిసి గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయడమే ప్రభుత్వ పునరావాస విధానం లక్ష్యమన్నారు.

సరెండర్ అయిన వారికి ఏ సహాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉపాధి,శిక్షణ, రుణాలు,ఆరోగ్య సమస్యలకు వైద్య సాయం అందిస్తాం.వారు సాధారణ పౌరులుగా జీవించాలన్నదే మా ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.

కర్రెగుట్టలో పర్యటనలో డిజిపి సివి ఆనంద్ తో పాటు మల్టీజెన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి,ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా,సిఆర్పిఎఫ్ ఎడిజి విక్రమ్ సింగ్, ఇంటెలిజెన్స్ ఎస్పి సింధు శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనా,ఏఎస్ పి మనన్ భట్ ఐపిఎస్ తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ నడిబొడ్డులో పాటల పూతోటలు..

## శ్రీ సరస్వతి కళా పీఠం ఆధ్వర్యంలో "హలో వైజాగ్".. ఆకాశం దించాలా..

## ఆద్యంతం ఆకట్టుకున్న గానలహరి..

## భారీగా హాజరైన గాన ప్రియులు..

## విజిల్ రోజా మధిర,బేబీ అక్షర, హనుమంతరావు ,రమేష్ పాటలకు నిలబడి చప్పట్లు..

## హుషారైన యువతలో హుషారు నింపిన కేపీ, విష్ణు ప్రియ, నీలిమ పాటలు




























**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
శంకరా.. నాద శరీరాపరా.. అంటూ దైవ ప్రార్థనతో మొదలైంది.. బ్రోచే వారెవరు రా.. అంటూ ప్రేక్షక లోకం కోసం ఎదురుచూసింది.హాలు నిండిపోయి ఆస్వాదిస్తున్న విశాఖ గాన ప్రియులను చూసి "ఆకాశం దించాలా.. నెలవంక తుంచాలా.." అంటూ గానమాధుర్యంతో తేలిపోయింది.. అది చూసి వైజాగ్ ప్రేక్షక లోకం ఊగిపోయింది.. ఇలాంటి కార్యక్రమం మొట్టమొదటిసారి ఈ ప్రాంతంలో గొప్పగా ఏర్పాటు అయిందంటూ స్థానికులు ప్రశంసలు కురిపించారు.శ్రీ సరస్వతీ కళాపీఠం (ఎస్.ఎస్.కె.పి) ఆధ్వర్యంలో వైజాగ్ ద్వారకా నగర్ పౌర గ్రంథాలయం లోని ఆడిటోరియం వేదికగా "హలో వైజాగ్.. ఆకాశం దించాలా.." పేరిట జరిగిన సినీ సంగీత విభావరి 2026 పేరిట చేసిన సందడి ఇది. హైదరాబాద్-విజయవాడ కేంద్రాలుగా ఈల పాటల ద్వారా జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన గాయని రోజా మధిర, ప్రముఖ న్యాయవాది ఎంవీ జీవీ రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సరస్వతీ కళా పీఠం ఈసారి వైజాగ్ ను వేదికగా చేసుకొని అక్కడి గాయకులను కూడా భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆరితేరిన గాయకులతో పాటు, వర్ధమాన గాయకులకు కూడా అవకాశం ఇప్పించి పాడించడం విశేషం. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు నిర్విరామంగా కొనసాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం అలరించింది.

### ఈరోజు మంచి రోజు..

ఈరోజు మంచి రోజు.. మధురమైనది.. మరపురానిది.. అంటూ సాగిన పాట లాగే కార్యక్రమం కూడా రోజంతా హుందాగా సాగి ఆదివారం గాన ప్రియులకు మరపురాని రోజుగా మిగిలింది. ఒకవైపు రోజా మధిర ఈల పాటలు.. మరోవైపు గాన దిగ్గజాలు హనుమంతరావు,జాతీయ అవార్డు గ్రహీత రత్నకుమారి, జర్నలిస్టు కేపీ, విష్ణు ప్రియ, నీలిమ హుషారైన పాటలు.. చిన్నారి అక్షర ఆలరించే గీతాలు..వీళు ) మాత్రమే కాకుండారమణి హరి, క్రాంతి, యాదగిరి ఎప్పటిలాగే తమ పాటలతో అలరించగా, ఈసారి ప్రత్యేకంగా నీలిమ దంపతులు, దేవరాజ్,రమేష్ తదితరులు వైజాగ్ నుంచి భాగస్వాములుగా వచ్చి ఉత్తమ పాటలతో ఆకట్టుకున్నారు. రోజా మధిర పాడిన శంకర నాదశరీరాపర ఈలపాటతో మొదలై, జర్నలిస్ట్ కేపీ పాడిన పురుషోత్తమా.. కాశి విశ్వనాథ అనే భక్తిగీతంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి కాశీ విశ్వనాథ తర్వాత ఒకవైపు .. అలివేణి ఆణిముత్యమా.. నేల మీది జాబిలి.. మ్రోగింది కళ్యాణ వీణ.. కన్నుల్లో నీ బొమ్మ చూడు.. నా సరి నీవని..నీ గురి నేనని.. ఏరుపక్క మా ఊరమ్మ.. అదే నాకు అంతు తెలియకున్నది.. ఎల్లువచ్చే గోదారమ్మ.. లాంటి మధుర గీతాలు ఒకవైపు.. ఆటాడుకుందాం రా అందగాడా.. గుంగుమాయించు కొంచెం.. వేదం నాదం మోదం మోక్షం.. చాలు చాలు చాలు.. సరసాలు చాలు చాలు.. గురువా గురువా గుర్రమెక్కు గురువా..అరె ఓ సాంబ ఆయీరే రంభ..గగన భువన కిరణమిదే, అదేవిధంగా పాత మధురాలలో మధురం మధురం, హిమగిరి సొగసులు లాంటి పాటలు విపరీతంగా ఆకట్టుకున్నాయి.

### స్టాండింగ్ ఓవేషన్..

కొన్ని పాటలకు మంత్రముగ్ధులైన వైజాగ్ ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొట్టడం విశేషం. ముఖ్యంగా ఈల పాటల రికార్డు గాయని రోజా మధిర అతిక్లిష్టమైన శివ శంకరి శివానందలహరి.. పాటను ఈల ద్వారా పాడడం ఎంతో ఆకట్టుకుంది. ప్రేక్షకులందరూ ఒక్కసారిగా నిలబడి చప్పట్లు కొట్టి ఆమెను అభినందించారు. అదేవిధంగా చిన్నారి అక్షరతో కలిసి హనుమంతరావు పాడిన సాగరసంగమంలోని వేదం అనువణువున నాదం.. పాట కూడా ప్రేక్షకుల చేత చప్పట్లు కొట్టించింది. పదేళ్ల చిన్నారి అక్షర ఆరితేరిన గాయకుడు హనుమంతరావుతో కలిసి ఆ పాటను ఆలపించిన తీరు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇక వైజాగ్ గాయకుడు రమేష్ ఆలపించిన భైరవద్వీపంలోని శ్రీ నారద తుంభుర నామామృతం పాట కూడా నిలబడి చప్పట్లు కొట్టించింది. మరోవైపు గాయకులు విష్ణు ప్రియ, నీలిమ జర్నలిస్టు కేపీతో కలిసి పాడిన హుషారైన పాటలు యువత చేత ఈలలు వేయించాయి. ఎప్పటిలాగే కేపీతో కలిసి చిన్నారి అక్షర పాడిన రాజ ఓ రాజ.. నవ్వులు పూయించడం విశేషం. ఇక శోభన్ బాబు మేన కోడలు రమణి శోభన్ బాబుకు సంబంధించిన పాటలు ఎల్లువొచ్చి గోదారమ్మ, ఎవరి చక్కని వాడు పాటలు పాడి అలరించారు.

### మధిర ఎప్పుడూ మధురమే..

శ్రీ సరస్వతి కళా పీఠం నిర్వాహకురాలు రోజా మధిర ఈల పాట ఎప్పుడూ మధురమే. శివశంకరి లాంటి అద్భుతమైన పాటను ఈల ద్వారా అద్భుతంగా పాడి అలరించిన ఆమె నీలిమతో కలిసి ఆరాధన సినిమాలోని అరే ఏమైంది.. ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికో ఎగిరింది.. శంకరా.. నాద శరీరాపర , అసెంబ్లీ రౌడీ లోని అందమైన వెన్నెలలోన.. అన్నదమ్ముల సవాల్ సినిమాలోని నా కోసమే నీవున్నది.. నీరాజనం చిత్రంలోని ఊహల ఊయలలో.. జర్నలిస్టు కేపీ తో కలిసి ప్రజారాజ్యం సినిమాలోని గోపాలుడొస్తే గోపమ్మ నవ్వే.. లాంటి పాటలు పాడి ఆద్యంతం ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాటలు పాడాలని ఆసక్తి ఉన్న వర్ధమాన గాయకులను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. పాటలు పాడిన గాయకులతో పాటు, తమకు సహకరించిన స్థానికులను ఆమె శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మహానటి సావిత్రి కళా పీఠం నిర్వాహకురాలు విజయలక్ష్మి,వైర శ్రీనివాస్ ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు.

## ఆకాశం దించారు.. అద్భుతాన్ని పంచారు..

వైజాగ్ నడిబొడ్డులో పాటల పూతోటలు..
శ్రీ సరస్వతి కళా పీఠం ఆధ్వర్యంలో "హలో వైజాగ్".. ఆకాశం దించాలా..
ఆద్యంతం ఆకట్టుకున్న గానలహరి..
భారీగా హాజరైన గాన ప్రియులు..
విజిల్ రోజా మధిర,బేబీ అక్షర, హనుమంతరావు,రమేష్ పాటలకు నిలబడి చప్పట్లు..
హుషారైన యువతలో హుషారు నింపిన కేపీ, విష్ణు ప్రియ, నీలిమ పాటలు..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
శంకరా..నాద శరీరాపరా.. అంటూ దైవ ప్రార్థనతో మొదలైంది.. బ్రోచే వారెవరు రా..అంటూ ప్రేక్షక లోకం కోసం ఎదురుచూసింది.హాలు నిండిపోయి ఆస్వాదిస్తున్న విశాఖ గాన ప్రియులను చూసి "ఆకాశం దించాలా.. నెలవంక తుంచాలా.." అంటూ గానమాధుర్యంతో తేలిపోయింది.. అది చూసి వైజాగ్ ప్రేక్షక లోకం ఊగిపోయింది.. ఇలాంటి కార్యక్రమం మొట్టమొదటిసారి ఈ ప్రాంతంలో గొప్పగా ఏర్పాటు అయిందంటూ స్థానికులు ప్రశంసలు కురిపించారు.శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్.ఎస్.కె.పి) ఆధ్వర్యంలో వైజాగ్ ద్వారకా నగర్ పౌర గ్రంథాలయం లోని ఆడిటోరియం వేదికగా "హలో వైజాగ్..ఆకాశం దించాలా.
" పేరిట జరిగిన సినీ సంగీత విభావరి 2026 పేరిట చేసిన సందడి ఇది. హైదరాబాద్- విజయవాడ కేంద్రాలుగా ఈల పాటల ద్వారా జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన గాయని రోజా మధిర,ప్రముఖ న్యాయవాది ఎంవీ జీవీ రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సరస్వతీ కళా పీఠం ఈసారి వైజాగ్ ను వేదికగా చేసుకొని అక్కడి గాయకులను కూడా భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆరితేరిన గాయకులతో పాటు, వర్ధమాన గాయకులకు కూడా అవకాశం ఇప్పించి పాడించడం విశేషం. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు నిర్విరామంగా కొనసాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం అలరించింది.

### ఈరోజు మంచి రోజు..

ఈరోజు మంచి రోజు.. మధురమైనది.. మరపురానిది.. అంటూ సాగిన పాట లాగే కార్యక్రమం కూడా రోజంతా హుందాగా సాగి ఆదివారం గాన ప్రియులకు మరపురాని రోజుగా మిగిలింది. ఒకవైపు రోజా మధిర ఈల పాటలు.. మరోవైపు గాన దిగ్గజాలు హనుమంతరావుజాతీయ అవార్డు గ్రహీత రత్నకుమారి, జర్నలిస్టు కేపీ, విష్ణు ప్రియ, నీలిమ హుషారైన పాటలు..చిన్నారి అక్షర ఆలరించే గీతాలు..వీళ్ళు మాత్రమే కాకుండారమణి హరి,క్రాంతి, యాదగిరి ఎప్పటిలాగే తమ పాటలతో అలరించగా, ఈసారి ప్రత్యేకంగా నీలిమ దంపతులు, దేవరాజ్,రమేష్ తదితరులు వైజాగ్ నుంచి భాగస్వాములుగా వచ్చి ఉత్తమ పాటలతో ఆకట్టుకున్నారు. రోజా మధిర పాడిన శంకర నాదశరీరాపర ఈలపాటతో మొదలై,జర్నలిస్ట్ కేపీ పాడిన పురుషోత్తమా.. కాశి విశ్వనాథ అనే భక్తిగీతంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి కాశీ విశ్వనాథ తర్వాత ఒకవైపు .. అలివేణి ఆణిముత్యమా.. నేల మీది జాబిలి.. మ్రోగింది కళ్యాణ వీణ..కన్నుల్లో నీ బొమ్మ చూడు.. నా సరి నీవని..
నీ గురి నేనని.. ఏరుపక్క మా ఊరమ్మ.. అదే నాకు అంతు తెలియకున్నది.. ఎల్లువచ్చే గోదారమ్మ.. లాంటి మధుర గీతాలు ఒకవైపు.. ఆటాడుకుందాం రా అందగాడా.. గుంగుమాయించు కొంచెం.. వేదం నాదం మోదం మోక్షం.. చాలు చాలు చాలు..సరసాలు చాలు చాలు.. గురువా గురువా గుర్రమెక్కు గురువా..అరె ఓ సాంబ ఆయీరే రంభ..గగన భువన కిరణమిదే, అదేవిధంగా పాత మధురాలలో మధురం మధురం, హిమగిరి సొగసులు లాంటి పాటలు విపరీతంగా ఆకట్టుకున్నాయి.

### స్టాండింగ్ ఓవేషన్..

కొన్ని పాటలకు మంత్రముగ్ధులైన వైజాగ్ ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొట్టడం విశేషం. ముఖ్యంగా ఈల పాటల రికార్డు గాయని రోజా మధిర అతిక్లిష్టమైన శివ శంకరి శివానందలహరి.. పాటను ఈల ద్వారా పాడడం ఎంతో ఆకట్టుకుంది. ప్రేక్షకులందరూ ఒక్కసారిగా నిలబడి చప్పట్లు కొట్టి ఆమెను అభినందించారు. అదేవిధంగా చిన్నారి అక్షరతో కలిసి హనుమంతరావు పాడిన సాగరసంగమంలోని వేదం అనువణువున నాదం..పాట కూడా ప్రేక్షకుల చేత చప్పట్లు కొట్టించింది. పదేళ్ల చిన్నారి అక్షర ఆరితేరిన గాయకుడు హనుమంతరావుతో కలిసి ఆ పాటను ఆలపించిన తీరు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది.ఇక వైజాగ్ గాయకుడు రమేష్ ఆలపించిన భైరవద్వీపంలోని శ్రీ నారద తుంభుర నామామృతం పాట కూడా నిలబడి చప్పట్లు కొట్టించింది. మరోవైపు గాయకులు విష్ణు ప్రియ,నీలిమ జర్నలిస్టు కేపీతో కలిసి పాడిన హుషారైన పాటలు యువత చేత ఈలలు వేయించాయి. ఎప్పటిలాగే కేపీతో కలిసి చిన్నారి అక్షర పాడిన రాజ ఓ రాజ..నవ్వులు పూయించడం విశేషం.

### మధిర ఎప్పుడూ మధురమే..




శ్రీ సరస్వతి కళా పీఠం నిర్వాహకురాలు రోజా మధిర ఈల పాట ఎప్పుడూ మధురమే. శివశంకరి లాంటి అద్భుతమైన పాటను ఈల ద్వారా అద్భుతంగా పాడి అలరించిన ఆమె నీలిమతో కలిసి ఆరాధన సినిమాలోని అరే ఏమైంది..ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికో ఎగిరింది.. శంకరా..నాద శరీరాపర, అసెంబ్లీ రౌడీ లోని అందమైన వెన్నెలలోన.. అన్నదమ్ముల సవాల్ సినిమాలోని నా కోసమే నీవున్నది.. నీరాజనం చిత్రంలోని ఊహల ఊయలలో.. జర్నలిస్టు కేపీ తో కలిసి ప్రజారాజ్యం సినిమాలోని గోపాలుడొస్తే గోపమ్మ నవ్వే.. లాంటి పాటలు పాడి ఆద్యంతం ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాటలు పాడాలని ఆసక్తి ఉన్న వర్ధమాన గాయకులను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. పాటలు పాడిన గాయకులతో పాటు,తమకు సహకరించిన స్థానికులను ఆమె శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మహానటి సావిత్రి కళా పీఠం నిర్వాహకురాలు విజయలక్ష్మి,వైర శ్రీనివాస్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు





ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం

## ఏ4 నిందితుడు ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్

**బెంగళూరుఆగస్టు 10 ,(ప్రజావినికిడి):**



కర్ణాటకలో సంచలనం సృష్టించిన చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌లో నటుడు దర్శన్‌కు వ్యతిరేకంగా పలు తీవ్రమైన ఆరోపణలను పిటిషన్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు, తాను ఈ కేసులో ఇరుక్కోవడానికి దర్శన్ ఒత్తిడే కారణమని ఆయన ఇటీవల కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. హీరో దర్శన్ మొదట రేణుకాస్వామిని దూషించి ఆ తర్వాత కొట్టారని అంతేగాక చెప్పుతో కొట్టాలని పవిత్రగౌడకు దర్శన్ సూచించినట్లు ప్రదోశ్ ఆరోపించారు. అయితే రేణుకా స్వామిని హత్య చేయాలనే ఉద్దేశం తనకు లేదని, అక్కడ ఉన్న కొందరు రేణుకాస్వామిని చంపాలని నిర్ణయించుకున్నారని, దాడిని ఆపేందుకు తాను ప్రయత్నించినా ఎవరూ తన మాట వినలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సంఘటన సమయంలో రేణుకాస్వామికి భోజనం, నీరు ఇచ్చింది తానేనని.. అనంతరం రేణుకాస్వామి మొబైల్ ఫోన్‌ను తీసుకుని పరిశీలించగా మరిన్ని వివరాలు బయటపడ్డాయని ప్రదోశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. ఈ కేసులో ప్రదోశ్‌తో పాటు మరో ఇద్దరు నిందితులు కూడా అప్రూవర్లుగా మారేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే వీరి అభ్యర్థనలను కోర్టు అంగీకరించాల్సి ఉంది. కోర్టు అనుమతి లభిస్తే కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు అధికారికంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రదోశ్ పిటిషన్‌లో చేసిన ఆరోపణలు నిజమని కోర్టు ఇంకా నిర్ధారించలేదు. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం, పిటిషన్‌లోని అంశాలు కేసు దర్యాప్తు, తదుపరి న్యాయ పక్రియలో ఎంతవరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది. తాజా పరిణామాలతో ఈ కేసు మరోసారి తీవ్ర చర్చకు దారితీయగా దర్శన్‌కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు.

--------

# హత్యారాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి

## మండిపడ్డ మంత్రి టిజి భరత్



**కర్నూలు,ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):** వైసీపీ నేతలపై ఏపీ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ రాజకీయ హత్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. సోమవారం కర్నూలు జిల్లాలో మంత్రి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలు వైసీపీ రౌడీ మూకలు హత్యలు, హత్యాయత్నాలతో అరాచకాలు సృష్టిస్తున్నారని ఆగ్రహించారు. పక్కా పథకం ప్రకారం టీడీపీ కార్యకర్త ఇంతియాజ్‌ను దారుణంగా హత్య చేశారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు గురైన ఆయన గడిచిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారని ప్రస్తావించారు. అప్పట్లో తన నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని వైసీపీ వర్గీయులు ఇంతియాజ్‌ను బెదిరించారని.. ఇంటికెళ్లి గొడవకు దిగారని తెలిపారు. ఆ తర్వాత ఆయన టీడీపీలో చేరారని వెల్లడించారు. హత్యకు గురైన ఇంతియాజ్ హంద్రీనదిలో వైసీపీ కబ్జాలను బయట పెట్టారని చెప్పుకొచ్చారు. ఆది మనసులో పెట్టుకుని ఇంతియాజ్‌ను దారుణంగా హత్య చేశారని మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి !

**ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):**





పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏడాదంతా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిం దనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ గొడవ మొదలయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సిఎం హేమంత్ సోరేన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్ఖం÷–డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనీమా చేసిన తరవాత, పరీక్షల సంస్కరణలకు ఎన్‌డిఎ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలో నిపుణుల కమిటీని వేసింది. లీకేజ్ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్‌తో పార్లమెంట్‌ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్‌పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది.మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడినందున, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల లో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐఐడిపై పలు విషయాల్లో 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతి యుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు.సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకు కారకులైన వారిని ఊచలు లెక్క బెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.

# మెడికో ప్రియాంక డెడ్‌బాడీకి పోస్ట్‌మార్టమ్ పూర్తి

**భౌతిక కాయాన్ని స్వగ్రామం తరలింపు**

**తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి**

**అండగా ఉంటామన్న రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**హైదరాబాద్,ఆగస్టు 10,(ప్రజావినికిడి):**



మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం

పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్‌డెడ్‌తో ఆమె మృతిచెందినట్టు సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రియాంక మృతదేహాన్ని ప్రైవేట్ దవాఖాన నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ తిరిగి వస్తుందనుకున్న ప్రియాంక ఇక ఎప్పటికీ తిరిగిరాదని తెలిసి తల్లిదండ్రులు వెంకటేశ్, చంద్రకళ రోదనలు మిన్నంటాయి. స్వగ్రామం ఎక్లాస్‌పురం గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. మెడికో విద్యార్థిని ప్రియాంక కేసుపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. రాజమండ్రి ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా 3 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం గాంధీ ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.. ప్రియాంక కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో అలసత్వానికి తావులేదని.. లోతైన విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరించామని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమ్మాయిని వ్యక్తిత్వ హననం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని హితవుపలికారు. సోషల్ మీడియాలో వస్తోన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో.. ప్రియాంక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి కావడంతో గద్వాల్ జిల్లా అయిజా మండలం ఏక్లాస్‌పూర్‌కు ప్రియాంక డెడ్‌బాడీని కుటుంబసభ్యులు తరలించారు. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గాంధీ ఆస్పత్రికి చేరుకుని.. ప్రియాంక తండ్రిని ఓదార్చారు. ప్రియాంక మృతదేహం వెంట ఏక్లాస్‌పూర్ గ్రామానికి రాజమండ్రి టీడీపీ అధ్యక్షుడు వెంకట రమణా చౌదరి వెళ్లనున్నారు. అలాగే ఏపీ మంత్రి టీజీ భరత్.. ప్రియాంక స్వగ్రామానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల చెక్‌ను ప్రియాంక తండ్రికి మంత్రి అందజేయనున్నారు.

# అసిఫా మృతికి సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విచారం వ్యక్తం చేసిన హోంమంత్రి అనిత**

**భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన డిజిపి**

**అమరావతి,,(ప్రజావినికిడి)::** రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం కుమార్తె ఎండీ అసిఫా మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఎంతో భవిష్యత్తు ఉన్న అఫిఫా.. 24 ఏళ్ల చిన్న వయస్సులో రోడ్డు ప్రమాదం బారిన పడి అందరికీ దూరమవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండీ అసిఫా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. షరీన్ బేగం, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం కుమార్తె అఫిఫా రోడ్డు ప్రమాదంలో

మృతిపై హోం మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న.. 24 ఏళ్ల వయసులోనే నిండు జీవితాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. అసిఫా మృతి తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. విషాద సమయంలో అసిఫా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకున్నారు. అసిఫా ఆత్మకు శాంతి చేకూరాలని హోం మంత్రి అనిత ప్రార్థించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం కుమార్తె అసిఫా భౌతికకాయానికి ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా నివాళులర్పించారు. అజిత్ సింగ్ నగర్‌కు చేరుకున్న డీజీపీ, సీపీ.. అసిఫాకు నివాళులర్పించి, షరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆదివారం స్నేహితులతో కలిసి సరదాగా గడుపుదామని కారులో చీరాల బీచ్‌కు బయలుదేరిన అసిఫా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీ సడెన్ బ్రేక్ వేయడంతో వెనకాల నుంచి వచ్చిన కారు దానిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అసిఫా అక్కడికక్కడే మృతిచెందగా, కారులో ప్రయాణికులు నలుగురు గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్స నిమిత్త స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

------

# భారత రుతుపవనాలకు 'డాల్ఫిన్' దెబ్బ..

**దేశంలో బలహీనపడుతున్న రుతుపవనాలకు కారణమవుతున్న డాల్ఫిన్ టైఫూన్**

**పసిఫిక్ మహాసముద్రంలో మార్పులతో బంగాళాఖాతంలో తగ్గిన అల్పపీడనాలు**

**దాదాపు 4,000 కిలోమీటర్ల దూరం నుంచే వాతావరణంలో మార్పులు**

**ఆగస్టు 10 ,(ప్రజావినికిడి):**

చైనా తూర్పు తీరాన్ని వణికిస్తున్న 'డాల్ఫిన్' టైఫూన్ ప్రభావం సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న భారత రుతుపవనాలపై పడుతోంది. ఈ టైఫూన్ వల్ల దేశానికి ప్రత్యక్షంగా ఎటువంటి ముప్పు లేనప్పటికీ, దీని కారణంగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తున్నాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తిమంతమైన టైఫూన్‌గా డాల్ఫిన్‌ను వాతావరణ శాఖ గుర్తించింది. ఆగస్టు 9న జెజియాంగ్ ప్రావిన్స్‌లోని యుహువాన్ సమీపంలో గంటకు 151 కిలోమీటర్ల వేగంతో వీచిన పెను గాలులతో ఇది తీరాన్ని దాటింది. ఈ టైఫూన్ ధాటికి చైనా ప్రభుత్వం సుమారు పది లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, పలు చోట్ల భారీ వర్షాలు, వరదలు సంభవించాయి. అయితే, ఈ టైఫూన్ ప్రభావం భారత్‌పై పరోక్షంగా పడుతోంది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో నెలకొన్న అలజడి, ఎల్ నినో తరహా పరిస్థితులు కారణంగా వాతావరణ



కదలికలు తూర్పు వైపునకు మళ్లుతున్నాయి. ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలోని వాతావరణ స్థితిగతులను ప్రభావితం చేస్తోంది. ఫలితంగా, భారత రుతుపవనాలకు కీలకమైన బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడకపోవడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. డాల్ఫిన్ టైఫూన్ నేరుగా మన వర్షాలను నియంత్రిస్తోందని చెప్పలేమని, అయితే పసిఫిక్ సముద్రంలో చోటుచేసుకుంటున్న విస్తృత వాతావరణ మార్పులలో ఇది ఒక భాగమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడితేనే రుతుపవనాలు మళ్లీ పుంజుకుంటాయని, లేని పక్షంలో వర్షపాతంపై ప్రతికూల ప్రభావం కొనసాగే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు.

# కిరణ్ అబ్బవరం 'ఇంద్రపుత్ర'..

## పాన్ ఇండియా స్థాయిలో భారీ మైథలాజికల్ చిత్రం






వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యువ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళుతున్నారు. ప్రాంతీయ చిత్రాల పరిధిని దాటి పాన్ ఇండియా స్థాయిలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా 'ఇంద్రపుత్ర' అనే భారీ మైథలాజికల్ యాక్షన్ ఫాంటసీ చిత్రాన్ని సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇది కిరణ్ కు 15వ చిత్రం.

ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్, గతంలో సుధీర్ బాబుతో 'జటాధార' నిర్మించిన ప్రేరణ అరోరా ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీకాంత్ పుప్పాల ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహించనున్నారు. ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధం నేపథ్యంలో రాబోయే ఒక సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది తొలి భాగంగా ఉంటుందని చిత్రబృందం తెలిపింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ 2026 అక్టోబరులో ప్రారంభం కానుంది. 2027లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో కొన్ని పరాజయాలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్న కిరణ్ అబ్బవరం, ఇటీవల కాలంలో బలంగా పుంజుకున్నారు. 'క', 'కే రాంప్', 'చెన్నై లవ్ స్టోరీ' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి ఆయనకు మంచి మార్కెట్‌ను అందించాయి. ఈ విజయాలతో వచ్చిన ఆత్మవిశ్వాసంతోనే ఆయన ఇప్పుడు పాన్ ఇండియా ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ప్రస్తుతం కిరణ్ చేతిలో పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. తన 13వ చిత్రంగా 'రియాలిటీ' అనే సినిమాను స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి నిర్మిస్తున్న ఈ చిత్రంతో కన్నడ నటి దేవిక భట్ పరిచయమవుతున్నారు. ఈ సినిమాను 2026 డిసెంబరులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. దీనితో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై వీర కొగటం దర్శకత్వంలో ఓ క్రైమ్ థ్రిల్లర్‌లో కూడా కిరణ్ నటిస్తున్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉంటూనే, 'ఇంద్రపుత్ర' వంటి భారీ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో తనదైన ముద్ర వేయాలని కిరణ్ అబ్బవరం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# కొడుక్కి రామ్ చరణ్ పేరు..

## అభిమాని ప్రేమకు ఫిదా.. ఇంటికి పిలిచిన చిరంజీవి!



మెగాస్టార్ చిరంజీవి తన అభిమానులను సొంత కుటుంబ సభ్యుల్లా చూస్తారనడానికి మరో సంఘటన నిదర్శనంగా నిలిచింది. ఓ సాధారణ టెక్నీషియన్ చూపిన అభిమానానికి ముగ్ధుడై, అతడి కుటుంబాన్ని ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించి ఆశ్చర్యపరిచారు. ఈ ఆత్మీయ భేటీలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా పాల్గొనడం విశేషం. ఈ హృద్యమైన ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం చిరంజీవి 'మెగా 158' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్‌ను చిరంజీవి పలకరించారు. మాటల సందర్భంలో నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని, ఆ అభిమానంతోనే తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అని పేరు పెట్టుకున్నానని చిరంజీవితో చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించి, భావోద్వేగానికి గురయ్యారు. వెంటనే నివాస్‌ను తన కుటుంబంతో సహా ఇంటికి రావాలని ప్రేమగా ఆహ్వానించారు. మెగాస్టార్ పిలుపుతో ఆనందంలో మునిగిపోయిన నివాస్, తన కుటుంబంతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడ వారికి మరో సర్‌ప్రైజ్ ఎదురైంది. చిరంజీవితో పాటు రామ్ చరణ్ కూడా వారిని ఆప్యాయంగా పలకరించి, వారితో సమయం గడిపారు. ముఖ్యంగా చిన్నారి జస్వంత్ రామ్ చరణ్‌తో చరణ్ కాసేపు సరదాగా గడిపారు. అనంతరం నివాస్ కుటుంబంతో కలిసి చిరు, చరణ్ ఫొటోలు దిగారు. ఈ అరుదైన క్షణాలకు సంబంధించిన ఫొటోలు బయటకు రావడంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ హీరోల గొప్ప మనసును ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఓ సాధారణ అభిమానికి మెగా ఫ్యామిలీ ఇచ్చిన గౌరవం, వారి మధ్య ఉన్న బంధానికి నిదర్శనమని అంటున్నారు.

# బాబీ దర్శకత్వంలో చిరు చిత్రం..

## గెస్ట్ రోల్‌లో యంగ్ బ్యూటీ?



మెగాస్టార్ చిరంజీవి తన 158వ చిత్రాన్ని దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే. 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి ప్రస్తుతం ఫిలింనగర్‌లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో యువ నటి మీనాక్షి చౌదరి ఒక కీలక పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలోని ఒక పాత్ర కోసం చిత్రబృందం మీనాక్షి చౌదరితో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఆమె ఇందులో కథానాయికగా కాకుండా, ఒక కీలకమైన అతిథి పాత్రలో మాత్రమే కనిపించనున్నారని సమాచారం. ముఖ్యంగా సినిమా ద్వితీయార్థంలో ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలు ఉంటాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలో కథానాయిక ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో అసలు ఈ చిత్రంలో పూర్తిస్థాయి హీరోయిన్ పాత్ర ఉంటుందా? లేదా? అనే అంశంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, మీనాక్షి చౌదరి చేరికపై చిత్ర యూనిట్ నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.




# ముందు కాల్చి, తర్వాతే మాట్లాడతాం..

## 'స్లమ్‌డాగ్' నుంచి టబు పవర్‌ఫుల్ గ్లింప్స్!

స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్'. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి, కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నటి టబు క్యారెక్టర్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ వీడియో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ సినిమాలో టబు 'గౌరీ హెగ్డే' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "భయంలేని, శక్తివంతమైన, ధైర్యవంతురాలు. భారతీయ సినిమా రత్నం టబును గౌరీ హెగ్డేగా పరిచయం చేస్తున్నాం" అని పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. విడుదలైన వీడియోలో టబు తన పాత్రలో ఒదిగిపోయారు. కొందరిని కొడుతూ, బెదిరిస్తూ పవర్‌ఫుల్ ఆఫీసర్‌గా కనిపించారు. "మా స్టైల్‌లో మేము ముందు కాల్చి, ఆ తర్వాత మాట్లాడతాం" అంటూ విజయ్ సేతుపతికి ఆమె చెప్పే డైలాగ్ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది. చివర్లో "గౌరీ హెగ్డే – డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్" అని ఆమె తన హోదాను వెల్లడించడం ఆకట్టుకుంది.

గతేడాది జులైలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి చేతిలో కత్తి, చుట్టూ డబ్బు కట్టలతో కనిపించి సినిమాపై క్యూరియాసిటీ పెంచారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్.. జేబీ మోషన్ పిక్చర్స్‌తో కలిసి జేబీ నారాయణరావు కొండ్రొళ్ల నిర్మిస్తున్నారు.

ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ దునియా విజయ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ వంటి నటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అర్జున్ రెడ్డి' (నేపథ్య సంగీతం), 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సంగీతం అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల




నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.

# అమెరికా దద్దరిల్లేలా ప్లాన్

## టాక్సిక్ మెగా రిలీజ్!



రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'కేజీఎఫ్' ఊచకోత తర్వాత వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'టాక్సిక్'. ఈ సినిమా కోసం భారతీయ సినీ ప్రేక్షకులు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అమెరికాలో మైండ్ బ్లాకయ్యే రేంజ్‌లో భారీ విడుదలకు సిద్ధమవుతోంది. అక్కడ ఏకంగా 2000 పైచిలుకు స్క్రీన్లలో ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక దీంతో ఓవర్సీస్‌లో ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇది ఒక సరికొత్త రికార్డుగా నిలవబోతోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ మూవీ అమెరికా థియేటర్లలో సరికొత్త హంగామా సృష్టించబోతోంది. అక్కడి అగ్ర పంపిణీదారులు ఒక భారతీయ సినిమాకు ఈ స్థాయిలో 2,000 కంటే ఎక్కువ స్క్రీన్లు కేటాయించడం చాలా అరుదు. ఇక రాకింగ్ స్టార్ యశ్ కు ఉన్న గ్లోబల్ మేనియాని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 26న విడుదల కానున్న ఈ సినిమా అమెరికా ప్రీమియర్స్ కలెక్షన్లలో పాత రికార్డులన్నింటినీ తుడిచిపెట్టేలా కనిపిస్తోంది. 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాన్ని కేవలం భారతీయ భాషల్లోనే కాకుండా ఇంగ్లీష్‌తో సహా మొత్తం ఆరు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇక కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ గ్యాంగ్‌స్టర్ థ్రిల్లర్‌లో యష్ నటుడిగానే కాకుండా సహ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. అధికారం, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే కథతో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఇప్పటికే నెట్టింట ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను ఆకాశానికి ఎత్తేసింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613